# చల్లని నీడ

**- ఆదిమధ్యం కమలం**

సీత తలుపు తీసుకుని బయటికి వచ్చేసర్కి గోళీలాడుతున్నా పిల్లమేళమంతా 'సీతక్క పెళ్లంట్రోయ్! మనకి పప్పన్నంట్రోయ్!' అంటూ చప్పట్లు కొట్టటం మొదలెట్టేరు. ఆ చప్పట్లలోంచి వాళ్ళ మాటల్లోంచి, వస్తున్న హేళనకి సీత నిలువునా కుంచించుకుపోయింది సిగ్గుతో. 'ఛీ.. నేనంటే పిల్లమేళాన్కి కూడా హేళనే' సీత మనసు చివుక్కుమంది. తలుపు గొళ్ళెంపెట్టి ప్లీడరు శివయ్యగారింట్లో పనికి బయలుదేరింది.

అప్పటికే బాగా పొద్దెక్కిపోయింది. గబగబా నడుస్తోంది.

భీమనగరం నుంచి ద్వారకా నగరం చేరేసర్కి ఇరవై నిముషాలు పట్టింది సీతకి. సీతని చూస్తూనే "ఈవేళింత ఆలస్యంగా వచ్చావేమే! ఇంటినిండా చుట్టాలు కూడా వున్నారు కదా! రావనుకుని కాంతంచేత గిన్నెలు తోమించానులే. అందరివీ స్నానాలు కూడా అయ్యేయి. విప్పిన బట్టలు పడున్నాయి. తొందరగా వుతికి డాబా మీదారెయ్యి. సాయంత్రం చుట్టాలు ప్రయాణం కూడా పెట్టుకున్నారు'' అన్నారు పార్వతమ్మగారు.

మారు మాట్లాడకుండా తన పనిలో పడింది సీత.

ఎల్లుండే పెళ్ళి! ఇంతవర్కూ ఒక్క ప్రయత్నం కూడా చెయ్యలేదు. ఒక్కచీరైనా కొనలేదు. ఈరోజు జీతమడిగి రెండు రోజులు సెలవిప్పించమని అడుగుదామని వచ్చింది. సత్తి పిన్ని అలాగే అడగమంది. ఇంత సంతోషంలోనూ- తనని గత జీవితం పలకరిస్తూనేవుంది.

తనకి నా అనేవారెవరూ లేరు. తల్లి తనకి జన్మనిస్తూనే తన జన్మ చాలించుకుంది. సాధారణంగా పుడుతూనే తల్లిని పోగొట్టుకున్న దౌర్భాగ్యులు బ్రతకటం కష్టమే! కానీ- తనలాకాకుండా బ్రతికి భారమైంది.

ఆరునెలలు వచ్చేసరికి తననీ, రిక్షాని సత్తిపిన్నికి అప్పజెప్పి, టి.బి. జబ్బుతో కళ్ళు మూసేడు తండ్రి. అసలు సత్తిపిన్నికీ, తనకీ వున్న సంబంధ బాంధవ్యమేవిటో ఇప్పటికీ సరిగ్గా తెలీదు. ఊహ తెల్సినప్పట్నుంచీ "సత్తిపిన్నీ'' అనే పిలుస్తోంది. కాలేజి పిల్లలకి కేరియర్లు మోస్తూ- తనని పన్నెండేళ్ళు పెంచి పెద్దచేసింది. సత్తెమ్మ కేరియర్లు మోసే పెద్దిళ్ళలో ప్లీడరు శివయ్యగారిల్లొకటి.

శివయ్యగారి భార్య పార్వతమ్మగారు ఓసారి సత్తెమ్మతో పనిపిల్లని కుదిర్చిపెట్టమంటే తనని అప్పజెప్పింది. అప్పట్నుంచి ప్లీడరుగారింట్లోనే తన బతుకెళ్ళిపోతోంది. రెండుపూటలా తిండి, రెండు జతల బట్టలు, వంద రూపాయల జీతం. పొద్దుట్నుంచి సాయంత్రం వరకూ అక్కడేవుండి అన్నిపనులూ చెయ్యటం. టీ, టిఫిన్లకి లోటులేదు.

అణుకువగా వుండి అన్నిపన్లూ చెయ్యటంతో పార్వతమ్మగారి దయకు పాత్రురాలైంది. వచ్చేపోయే చుట్టాల్తో ప్లీడరుగారింట్లో పనెక్కువే. అయినా తనకి కష్టమన్పించదు. సత్తిపిన్ని సాధింపులుండవు. కాబట్టి హాయిగా ఆడుతూ పాడుతూ చేస్కుపోతుంది. జీతం డబ్బులు సత్తిపిన్నివే.

ఉతికి, నీళ్ళలో పిండిన బట్టల్ని మళ్ళీ నీళ్ళలో వేసి పిండుతోంది. నీళ్ళకోసం కుళాయి దగ్గరకొచ్చిన ప్లీడరుగారి పెద్దమ్మాయి రాధ, చేసిన పనినే మళ్ళీ చేస్తున్న సీతని చూసి నవ్వుతూ "అదేమే- జాడించిన బట్టల్నే మళ్ళీ జాడిస్తున్నావూ?'' అంది. సీత సిగ్గుపడిపోతూ తలొంచేసుకుంది. 'ఇవ్వాళేంటో దీని మనసు స్వాధీనంలోలేదు. ఏదోవుంది' అనుకుంటూ తనలో తనే నవ్వుకుంటూ వెళ్ళిపోయింది రాధ. సీత బట్టలన్నీ పట్టుకెళ్ళి డాబామీదారేసింది. పార్వతమ్మగారు పిలవగానే ఎదురుగా వచ్చి నుంచుంది.

సంచీ, డబ్బులూ ఇచ్చి కూరల్తోపాటు ఉప్మానూక, సెనగపిండి తెమ్మని చెప్పేరు.

ఆనందంతో పరవళ్ళు తొక్కుతున్న మనసుతో తొందర తొందరగా బజారు చేసుకొచ్చేసింది.

సంచీలో కూరలూ, పొట్లాలూ బయటపెడుతూనే పార్వతమ్మ ఆశ్చర్యపోతూ "ఏమైందే నీకివ్వాళ?! ఇంత పరధ్యానం పట్టుకుంది. బంగాళాదుంపలు తెమ్మంటే వంకాయలూ, ఉప్మానూకకి బదులు ఉప్పూ, శెనగపిండికి బదులు పంచదారా'' చూస్తూంటే పార్వతమ్మగార్కి ఓ పక్కనుంచి నవ్వూ- ఓ పక్కనుంచి కోపమూ ముంచుకొచ్చేయి.

ఏదో చెప్పబోయి అపరాధిలా తలొంచేసింది సీత. "సరే! మళ్ళీవెళ్ళు. జ్ఞాపకంగా అన్నీ పట్రా'' అని కంగారుగా మళ్ళీ పంపేరు.

సాయంత్రం చుట్టాలంతా వెళ్ళిపోయేరు.



పార్వతమ్మగారు కాస్త ఊపిరి పీల్చుకుని స్థిమితంగా సోఫాలో కూర్చుని కాఫీ తాగుతున్నారు. సీత ఆరోజంతా అన్యమనస్కంగా పనులన్నీ చేస్తూ, చివాట్లు తింటూ- సాయంత్రం ఎప్పుడవుతుందా- చుట్టాలెప్పుడెళ్ళిపోతారా- సెలవు జీతం ఎప్పుడడుగుతానా- పెళ్ళని ఎప్పుడు చెబుతానా- అని ఎదురు చూస్తోంది. కాఫీ తాగుతున్న ఆవిడెదురుగా వెళ్ళి నుంచుంది తడి చేతులు కొంగుకి తుడుచుకుంటూ.

సీతని చూసిన ఆవిడకి ఆవేళ దాని వాలకమంతా జ్ఞాపకమొచ్చింది. "ఏం సీతా! ఇప్పుడు చెప్పు- ఇవ్వేళంతా ఎందుకలా వున్నావు? ఏం జరిగింది?" అన్నారు.

సీత నేల చూపులు చూస్తూ నోటమాట రాక నిలబడిపోయింది.

"ఫర్వాలేదు, చెప్పు."


ఆవిడ శాంతస్వరాన అడిగేసర్కి, సీత గుండెలు కుదుటపడ్డాయి. "అమ్మగారండీ! మరి.. మరేం.. మరండీ.."

"తెమిల్చి చెప్పవే! తర్వాత మెలికలు తిరుగుదువుగానీ!" అన్నారావిడ దానివేపు ఆశ్చర్యంగా చూస్తూ.

"ఎల్లుండేనండి లగ్గం. నాకు.. నాకు.. పె..ళ్ళం..డి" చెప్పలేక చెప్పలేక- చచ్చే సిగ్గుతో చెప్పేసి, ఆవిడవేపు చూడకుండా తలొంచేసింది.





## 'జానీ' సెన్సేషన్

'ఖుషీ' విడుదలై దాదాపు రెండేళ్ళు కావస్తోంది. ఆ చిత్రం తరువాత పవన్‌కళ్యాణ్ నటించిన మరే చిత్రం విడుదల కాలేదు. స్వల్ప వ్యవధిలోనే స్టార్ ఇమేజ్‌ని సొంతం చేసుకున్న పవన్‌కళ్యాణ్ ఖుషి చిత్రం తరువాత ఇంత గ్యాప్ తీసుకోడం అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. రెండేళ్ళ గ్యాప్ తరువాత 'జానీ' చిత్రంలో నటించడం ఆయన అభిమానులను ఆనందపరవశుల్ని చేస్తోంది. ఈ చిత్రంపై అభిమానులు, బయ్యర్లు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారు. అప్పుడే భారీ అంచనాలు మొదలయ్యాయి. ఈ చిత్రంలో పవన్‌కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్ బోధకుడిగా నటిస్తున్నాడు. అభిమానుల్లో, పరిశ్రమలో సెన్సేషనల్ క్రియేట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఎలాంటి ఆర్భాటం లేకుండా పబ్లిసిటీకి దూరంగా నిర్మాణం జరుపుకుంటోంది. విడుదల కాకముందే సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న 'జానీ' విడుదలయ్యాక ఇంకెన్ని రికార్డులను బద్దలు కొడుతుందోనని చిత్రపరిశ్రమ ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

\- కావ్య

"అదాసంగతి! అలా చెప్పు! ఇన్నాళ్ళూ నాకు చెప్పలేదేం? నాదగ్గర కూడా దాపరికమే! మీ సత్తి పిన్నీ చెప్పలేదు. ఏ వూరు? ఎవరు కుదిర్చేరు? పెళ్ళికొడుకేం చేస్తున్నాడు? ఎలావున్నాడు?'' ఈ ప్రశ్నల వర్షంతో మరోప్రశ్న అడగబోయి టక్కని ఆగిపోయి- దానివేపు చూసేరు.

"అనకాపల్లండి. నే చూళ్ళేదండి- మా సత్తిపిన్నే చూసి కుదిర్చిందండి. నాకేం తెల్దండి'' తలెత్తకుండానే గబగబా చెప్పేసింది.

మేలులో కీడు- కీడులో మేలు చేసి పేటంతటికీ పెద్దపులిలా నోరెట్టుకుని- బతుకుతూ చక్కని చుక్కలా వున్న సీతని పెంచి పెద్దచేసిందంటే- మాటలు కాదు. దాన్నోటికి జడిసే సీత మీద ఈగ కూడా వాలేదికాదు. కారియర్ల సత్తెమ్మంటే కాలేజీ కుర్రాళ్ళక్కూడా హడల్. ఎవరికైనా వుపకారం చేసిందంటే- తనకి కల్సొచ్చేలా స్వార్థంతోనే చేసేది. కీడు చేసిందంటే- దాని కక్ష తీరేలా మరి లేవకండా చేసేది. ఏం చేసినా బాగా ఆలోచించే చేసేది. పార్వతమ్మగారు అడగబోయి ఆగిపోయిన ప్రశ్నకి జవాబొచ్చేసింది.


'పోనీలే! వయసొచ్చింది! ఓ ఇంటిదవుతోంది! నేనెందుకు శంకించటం!' దాని పరిస్థితినంతా అర్థం చేసుకున్న పార్వతమ్మగారు లోపలికెళ్ళి ఏదో బాపతు- ఇంట్లోవున్న కొత్తచీర- జాకెట్టుగుడ్డా, పసుపూ కుంకం, పళ్ళూ- దాని జీతంతోపాటు మరో నూట పదహార్లు పళ్ళెంలో పెట్టిచ్చేరు. "ఏవైనా పనులుంటే చేసేసి వెళ్ళిపో. నాల్గురోజులు రాకులే. తర్వాత పెళ్ళికొడుకుతో కల్సిరా- అప్పుడయ్యగారేమైనా ఇస్తార్లే!'' అని సీత మొహంలోకి చూసేరు. పెళ్ళికళతో, సంతోషంగా వున్న సీతవేపు జాలిగా చూస్తూ- కళయిన మొహం. పాపం, దానిబతుకెలా వుంటుందో అనుకుని- "వెళ్ళు..'' అన్నారు.

ఆ పూట పని ముగించుకుని- పెళ్ళి బహుమతిగా ఇచ్చిన- నూట పదహార్లు జాకెట్లో దాచుకుని- మిగిలినవన్నీ సంచీలో పెట్టుకుని మరోసారి అమ్మగార్కి చెప్పి వెళ్ళిపోయింది. భీమనగరం చివరగా వున్న తన గుడిసె తలుపు తీస్కుని లోపలికెళ్ళింది అమ్మగారిచ్చిన బహుమతులన్నీ తన కున్న పాత పెట్టెలో పెట్టి దాచింది. తన తండ్రి తనకిచ్చిన ఆస్తి- ఆ పాత పెట్టె. గోడవారగా వున్న కుక్కి మంచం వాల్చుకుని- అలసటతో దానిమీద వాలింది. ఇంకొక్కరోజు గడిస్తే తన పెళ్ళి- పెళ్ళికొడుకెలా వున్నాడో- నన్నెలా చూసుకుంటాడో! సత్తిపిన్నిని ఒకటి రెండుసార్లడగబోయి- ఆ ముఖకవళికలు చూసి భయపడి వూరుకుంది. 'ఆడు నాలాగే దిక్కులేనోడైతే ఫర్లేదు. పేదోళ్ళ బాధలు పేదోళ్ళే అర్థం చేసుకుంటారు. నా బాధలు గట్టెక్కి సత్తిపిన్ని పోరు తప్పితే చాలు?' ఇలా ఊహల మీద ఊహలూరిపోతున్నాయి సీతకి. కలత నిద్రలో కలలు.

భీమనగరాన్కి దగ్గరగా వున్న రైల్వే క్వార్టర్సులో- ఓ ఇరవై ఇళ్ళ వాళ్ళకి పాల పేకెట్టేస్తుంది సత్తెమ్మ పొద్దుటా- సాయంత్రం కూడా. ఇదివరకులా కాదు- ఇప్పుడు కేరియర్లు తగ్గేయి. ఆ పని తగ్గినా సత్తెమ్మకి లోటులేదు. పాలపేకట్లందించే పనిపెట్టుకుంది. దీనిమీద కూడా బాగానే సంపాయిస్తోంది. పొద్దుటే లేచి నోరు కడిగేస్కుని బడ్డీకొట్టు దగ్గర టీ తాగేసి- పాలపేకట్లివ్వడాన్కి వెళ్ళిపోయింది. సత్తెమ్మ వచ్చేసరికి తొమ్మిద్దాటింది. ఈలోగా సీత- ఇల్లూగుమ్మాలూడ్చి, నీళ్ళుచల్లి, ముగ్గెట్టింది. పొయ్యంటించి వేణ్ణీలు పెట్టింది. సత్తెమ్మ, పప్పులూ, ఉప్పులూ, బియ్యం పట్టుకుని రిక్షాదిగింది. దించిన సామాన్లన్నీ సీతని సర్దమంది. "సూరమ్మా-వరాలూ-గంగా రండేని పిల్చి అందర్కీ తలోపనీ అప్పజెప్పి ఊదరగొట్టేస్తోంది సత్తెమ్మ. నలుగురు కుర్రాళ్ళనీ- పిల్చి నాలుగు రాట్లు పాతించి- కొబ్బరిమట్టలతో పందిరేయించి, మామిడాకు తోరణాలు కట్టించేసింది. సతకి తలంటి, పెళ్ళికూతుర్ని చేసి- నల్గురిచేత నాలుగక్షింతలు వేయించింది. ఆ పూట భోజనాలు పెట్టిందందరికి. వాళ్ళిచ్చిన కట్నాలు జాగ్రత్త చేసింది. ఎవరెంతిచ్చారో కాయితం మీద రాయించి, జాగ్రత్త పెట్టింది.

రాత్రి లగ్గం. ఉన్నంతలో సీతని వరాలూ, కనకం పూలజడేసి, కొత్తచీర కట్టి ముస్తాబుచేసేరు. పెళ్ళికూతురి ముస్తాబులో సీత కళకళ్ళాడిపోతోంది. రామాలయంలో పెళ్ళి. అంతా బయలుదేరేరు. దగ్గరేకదా- ఆటో కూడా దండగని పెళ్ళికూతుర్ని కూడా నడిపించేద్దామనుకుంది సత్తెమ్మ. కానీ- వరాలూ, కనకం ఒప్పుకోలేదు. ఆటో ఎక్కించి గుడిదగ్గర్కి తీసుకొచ్చరు.

అప్పటికే పెళ్ళికొడుకుతో మరో నలుగురొచ్చారు. పంతులుగారు రడీగా వున్నారు. ఎర్రంచున్న తెల్లని మధుపర్కాల్లో- నల్లని తుమ్మదుక్కలా వున్నాడు. నవ్వితే పూర్తిగా మూసుకుపోయే చిన్న కళ్ళు. దుబ్బులా క్రాపు. బొద్దుమీసాలు. వీటికి తోడు మొహంమీద స్ఫోటకం మచ్చలు. పెళ్ళికొడుకు ముస్తాబులో వున్న రావుణ్ణి చూడగానే అప్పటివరకూ అందరి మొహాల్లో వున్న సంతోషం కాస్తా చప్పగా చల్లారిపోయింది. ఆప



ళంగా- సత్తి పిన్నిని పట్టుకుని చావగొట్టేయ్యాలన్పించింది సీత తరుపువాళ్ళకి. అందులోనూ- సీతకి అత్యంత ఆప్తులూ, సొంతక్క చెల్లెళ్లలా మసిలే వరాలు, కనకం, గంగల కళ్ళు నీటి మడుగులయ్యేయి. ఏం చెయ్యలేని పరిస్థితి. అవతల పంతులుగారు పెళ్ళిపీటల మీద పెళ్ళితంతు మొదలెట్టేసేరు. ఆయన కూడా 'కాకి ముక్కు-దొండపండూ' అని నిట్టూర్చేరు.

అంతవరకూ చూడని- రావుడికి సీతని చూడగానే చెప్పలేని ఆనందం! రావుడితో వచ్చిన వాళ్ళు- చక్కని చుక్కలావున్న పెళ్ళికూతురు సీతని చూసి- 'దశమంతుడివేరా రావుడూ. పిల్ల చందమావలాగుంది!' అన్నారు. రాముడి సంతోషాన్ని పట్టపగ్గాల్లేవు. రావుడు- సత్తిపిన్నిని చూసి నవ్వేడు. ఆ నవ్వులో వెర్రి ఆనందం కన్పించింది. రావుడిలో వున్న- ఒకే ఒక అందం- నవ్వితే తెల్లగా మెరిసిపోయే పళ్ళతో చక్కటి నవ్వు! స్వచ్ఛమైన నవ్వు.

వరాలు- సీత చెవిలో వూదింది. పెళ్ళిపీటల మీద సిగ్గుల మొగ్గలా కూచున్న సీత తలెత్తి ఓరగా చూసింది. అంతే! అంతవర్కూ పెంచుకున్న ఆశలూ, కలలూ అన్నీ ఒక్కసారి కుప్పకూలిపోయాయి. తల్లోపూల దగ్గర్నుంచీ- అన్నీ పీకేసి, పెళ్ళి ముస్తాబు చెరిపేసి లేచి పారిపోవాలని అసహనంగా కదిలింది. అంతా చూస్తున్న సత్తిపిన్ని కళ్ళురిమేయి. "ఏటా వాలకం? తిన్నక్కూసో" కసిరినట్టే అంది. ఒక్కసారి సత్తిపిన్ని కళ్ళల్లోకి చూసింది. ఆ చూపులో అంతులేని ఆవేదన. అవేమీ పట్టని సత్తిపిన్ని కళ్ళెర్రజేసింది. దాంతో- జీవచ్ఛవమైపోయింది సీత. పెళ్లైంది. ఎవరి మానాన వాళ్ళెళ్ళిపోయారు. విచార వదనాలతో గంగా-వరాలు-కనకం ఆరాత్రి నిద్రపోలేదు. ముగ్గురూ ఓచోటకి చేరేరు. "గంగా, నేనుగానీ ముందే సూసుంటే ఈ పెళ్ళి అయ్యేదికాదు. సత్తి పిన్నేంజెయ్యేసీ- సీతని తెచ్చేసేదాన్ని."

"నిజమే! అందుకేసే- గుట్టుసప్పుడు కాకుండా చేసేసింది" అంది గంగ. "వల్లకోండే! సత్తిపిన్నికెదురెల్లి- ఎవుడూ నెగ్గనేడు. అదేటి సేసిందే! సీతే- పుట్టుదయిద్దురాలు. దాని రాతే బాగుంటే అమ్మాబాబే బతికుండేటోల్లు. దాన్నొష్టని-ఆ-బెమ్మదేవుడేటి రాసేడో- అదే అవుద్ది" అంది కనకం. అప్పటికే అలసిపోయిన వరాలూ-గంగా- నోరు మూసేసేరు.

తెల్లారింది.

రాత్రంతా కుక్కిమంచంలో పడుకుని కుళ్ళి కుళ్ళి ఏడ్చింది సీత. పెళ్ళిముస్తాబంతా చెరిపేసి- పాతచీర కట్టుకుని పడుకుంది. వాడి, ఒడిలిన పువ్వులా వున్న సీతని లేపి, ప్లీడరు బాబింటికెల్లాలి, బేగి తయారవ్వమంది సత్తిపిన్ని! అప్పటికే రావుడు తయ్యారై వున్నాడు. పార్వతమ్మగారిచ్చిన చీర కట్టుకుని తయ్యారైంది సీత. "ఏటా యికారం! ఆడెట్టిన పట్టుకోక్కట్టుకుని- నక్లేసెట్టుకో. ఆయమ్మిచ్చిన కోక మరోపాలి కట్టుకుందివులే. నాకాట్టే సిరాకు తెప్పియ్యక!" మెల్లిగా సీతకే వినపడేలా అంది.

సత్తిపిన్ని చెప్పినట్టే తయారయింది. మెళ్ళో పడిన పసుపుతాడు, నల్లపూసలు, రావుడెట్టిన నెక్లెసు, కనకాంబరం రంగు పట్టుచీర, పారాణి పాదాల మట్టెలు- మువ్వల పట్టీలు, కళ తప్పిన అందంతో సీత రావుడి పక్కన ఆటోలో కూచుంది. పళ్ళూ-పువ్వులున్న- స్వయంపాకం పళ్ళెంతో సీత పక్కని కూచుంది సత్తెమ్మ. ఆటో ప్లీడరుగారింటి ముందాగింది. ఆదివారం. ప్లీడరుగారు వరండాలో కూచుని తీరిగ్గా పేపరు చదువుతున్నారు. స్వయం పాకం పళ్ళెం పట్టుకుని వరండా మెట్లెక్కి "దండాలు బాబూ!" అంది సత్తెమ్మ. పేపర్లోంచి మొహం బయటకెట్టి "ఆఁ ఏం సత్తెమ్మా, పెళ్ళి బాగా జరిగిందా. సీత పెళ్ళని అమ్మగారు చెప్పార్లే!" అంటూ సత్తెమ్మ వెనకాలే నుంచున్న సీతా-రావుణ్ణి చూసి నిశ్చేష్టులయ్యేరు. వెంటనే తేరుకుని- నవ్వుతో- "ఏం పేరోయ్?" అన్నారు.

శివయ్యగారు అచ్చంగా సినిమాల్లో యాక్టేచేసే గుమ్మడి వెంకటేశ్వర్రావుగారిలా వుంటారు. మాట తీరు- హావభావాలూ, అన్నీ గుమ్మడినే జ్ఞాపకం తెస్తాయి. చూసేవాళ్ళకి- అందరి మాటా అదే! రావుడూ అలాగే అనుకుంటూ ఆయన్నే చూస్తూ "రాముడండి!" అన్నాడు వినయంగా.

"ఏ వూరూ- ఏం చేస్తున్నావు?"

"అనకాపల్లండి. అక్కడ పెదనాయుడిగారి హోల్‌సేల్ బియ్యం షాపులో పన్జేస్తున్నానండి!"

"కళాసీ పనా?"

"కాదండి! లోడింగూ- అన్‌లోడింగూ చూస్తానండి!"


"జీతం-ఎంతిస్తారు?"

"భోజనంపెట్టి- ఆరొందలిస్తారండి!"

"ఏం చదువుకున్నావు?"

"ఎనిమిది పాసయ్యేనండి!"


"రావుడి చూపులో చురుకుతనం- మాటలో వినయం- నిలబడటంలో- నిబ్బరం, నవ్వుతూ- ఆరోగ్యంగా కనపడుతున్న రావుడిలో ఈ లక్షణాలు శివయ్యగార్ని ఆకట్టుకున్నాయి. నలు



## జైలే బెటర్

కార్పొరేట్ రంగంలో ఆర్థిక లావాదేవీలకు ఘరానా మోసాలు తప్పవు. అమెరికాలో వున్న ఓ జైలు చూస్తే అక్కడి నేరాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో మనకు తెలుస్తుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థలోని కుంభకోణాలు మనందరికీ తెలిసిందే. అయితే ఇలాంటి ఇబ్బందులు ఎక్కడైనా తప్పవు. దానికి జైలుశిక్ష తప్పదు. అయితే ఇక్కడి జైలులోవున్న నేరస్థుల్ని కదిలిస్తే మాత్రం తమకు ఈ జైలు జీవితం చాలా సుఖంగా ఉందనీ, తమ కుటుంబ సభ్యులు దూరమయ్యారనే బాధతప్ప తమకు మరేదీ అసౌకర్యంగా లేదనీ, బయటకంటే హాయిగా వుందని సెలవిస్తున్నారు. ఘరానా మోసగాళ్ళకు ఈ జైలు శిక్షలోని హాయి తెలిసి వైట్‌కాలర్ నేరాలకు మరింతగా పాల్పడుతున్నారుట. ఇంతకీ అక్కడి జైలు సుఖం ఏమిటయ్యా అంటే హాయిగా ఓ బెడ్డూ, మంచి ఫుడ్డూ, మందులు, టీవీలు వగైరా సుఖాలన్నీ ఉన్నాయిట. ఇంకేంటి మరి! ఇల్లుకంటే బెటరనడంలో సందేహంలేదు.

-శశి





## ఆకలి

''డాక్టర్! మావారు గంట గంటకు ఆకలి... ఆకలి అంటుంటారు. కాస్త పరీక్షించండి'' అంది మాణిక్యం.

''సారీ. ఇందుకు ప్రత్యేకించి మందేమీలేదమ్మా. కాకపోతే మీవారికి రోజుకు మూడుపూటలా పూర్తిగా భోజనం పెట్టండి. అదే సర్దుకుంటుంది'' పరీక్షించి చెప్పాడు ఆ డాక్టర్.

**- బి.వి.ఎస్.బాబు (తెనాలి)**

## ప్లాన్


''ఏరా ప్రకాశ్! ఆత్మహత్య చేసుకోబోయావట'' అడిగాడు రమేష్.

''నేను చనిపోయి స్వర్గానికి వెళ్లి అమృతం తీసుకొచ్చి అది మనందరం తాగి కలకాలం బ్రతికుండవచ్చుని ట్రై చేసా. ఇదిగో వీడొచ్చి ప్లాను పాడుచేసాడు'' చెప్పాడు ప్రకాశ్.

## సీరియల్ భాష

''ఏమోయ్! మీ ఆవిడకి మతిమరుపు వచ్చిందా?'' అడిగాడు అప్పారావు.

''అవునండీ. నన్ను ఎవరో అనుకుంటోంది. టీవీ సీరియల్స్‌లో హీరో పేర్లతో నన్ను పిలుస్తోంది. ఇంట్లో అంతా సీరియల్ భాషే మాట్లాడుతోంది'' చెప్పాడు సుబ్బారావు.



**- యం.జగదీశ్వర్**
(మెదక్)

వుకేం- అందానికేం- మనిషికివే ముఖ్యంకాదు. అసలు- అందానికి నమూనా వుందా?! రావుడిలో ఈ లక్షణాలు కూడా అందంగానే వున్నాయి. శివయ్యగారు తృప్తిగా ఫీలయ్యేరు. సీతకి తగిన అండ అనుకున్నారు. "పార్వతీ- నా పర్సిలా ఇయ్యి" అన్నారు. అంతవరకూ గుమ్మంలోనే నిల్చుని- సత్తెమ్మ మీద కోపంతో, సీత మీద జాలితో చూస్తున్న పార్వతమ్మగారు తేరుకుని పర్సు తెచ్చిచ్చేరు. శివయ్యగారు అందులోంచి అయిదొందలు తీసి- "సీతా-రాములూ ఏమైనా కొనుక్కోండ"ని చ్చేరు. ఆయన లేచి లోపల్కి వెళ్తుంటే- సీతా-రావుడూ ఆయన పాదాలకి వంగి దణ్ణం పెట్టేరు.

"ఆయుఃరారోగ్యాలతో- నిండు నూరేళ్ళూ పచ్చగా బతకండని" దీవించేరు. ఆ దీవెనకి పొంగిపోయింది సత్తెమ్మ.

స్వయంపాకం పళ్ళెం పట్టుకుని లోపలికి వెళ్ళి పార్వతమ్మగారికిచ్చింది. సత్తెమ్మ వెర్రిదికాదు. పార్వతమ్మగారి చూపుని, రాధ బాధని బాగానే అర్థం చేసుకుంది.

"అమ్మగారూ! నాకు తెలుసమ్మా! సీత పక్కన రావుణ్ణి చూసి తమరేవనుకుంటున్నారో! అన్నీ-ఒకాడే దొరకవమ్మా! దాని బతుకు, నా బతుకూ, దాని తల్లిబతుకులా కాక్కూడదనే కొన్నాళ్ళు కనిపెట్టి- ఎంచి చేసేనమ్మా! వినండమ్మా! మాయమ్మకి నేనొక్కదాయినే. ఇల్లూ-బంగారం-డబ్బూ అన్నీ యిచ్చి- సోగ్గాడని ఈడూ-జోడనీ నన్ను కట్టబెట్టింది. ఆడి సోకెనకాల నా బతుకు సోకు మాడిపోయింది. ఇల్లూ, బంగారం, డబ్బూ అన్నీ కర్సయిపోయి ఎసనాల పుట్టై, రోగాలతో సచ్చిపోనాడు. నాకు మిగిలింది జానెడు-బెత్తెడు గుడిసె-పొట్టకోసం రోజంతా కట్టిపడే ఈ చాకిరీ బతుకు! సీత తల్లి బతుకూ- అంతే కద్మా. ఆరునెల్ల పిల్లనీ- రిచ్చాబండినీ- ఒట్టుకొచ్చి- "పెంచు! పెంచనేకపోతే- పేమ సమాజంలో పడెయ్యి" అని- టి.బి. జబ్బుతో సచ్చిపోనాడు. దాయాదుల పిల్ల- పెంచి పెద్దసేస్తే- సేతికాడాకుంటాదని పెంచేనమ్మా! పెల్లి సేసేను.

రావుడు మడిసి మంచోడు. ఎసనాలూ- ఏసాలూ లేవు. కట్టపడి సంపాయించుకుంటాడు. ఆడి బాగోగులు నలుగురి కాడా ఇని- ఆడి బుద్ధి బంగారవనీ ఇచ్చేనమ్మా. ఆడి నీడని దీని బతుకు సల్లగ... దని సేసేను. మా ఈదిలో నాకు తెల్సి... పోళ్ళు శానా మందేవున్నారమ్మా! అం... వుంటారు సూడ్డాన్కి. ఏం నాభం- స్థిరం ... నోళ్ళే! తాగుబోతు సన్నాసెదవలే!

"సెట్టిలాగుంటేనేమ్మా! నీడ సల్లగుండాలి..." అంటూ పార్వతమ్మగారిక్కూడా దణ్ణం పెట్టి... "వత్తానమ్మా!" అంటూ వాళ్ళని తీసుకుని ... సింది. దాని మాటల్తో చేష్టలుడిగి మంచం... యిన పార్వతమ్మగార్కి తేరుకోడాన్కి చాలా ... పట్టింది. టిఫిన్ తింటున్న శివయ్యగారితో ... మ్మెలా సమర్థించుకుంటుందో చూసారా... అన్నారు పార్వతమ్మగారు.

"సమర్థించుకోటం కాదు. సరిగ్గానే చెప్పిం... సత్తెమ్మన్నమాటల్లో అబద్ధమేవుంది? మన ... బ్రతుకేమైందో చూసేవుగా! నేనెంత చెప్పినా ... కుండా అందంగా, హీరోలా వున్నవాడే కా... లంటే- నువ్వుకూడా వంతపాడేవు. ఫలితం! ... పండులాంటి అల్లుడితో అష్టకష్టాలు పడ్డాం. ... మిచ్చిన కట్నకానుకలన్నీ కరిగిపోయి- ఇంకా ... మెంతిచ్చినా చాలదని- దాన్ని రాచి రంపాన... ట్టేడు. అంతేనా?! దాని అందాన్ని కూడా తాకట్టె... లని చూసేడు. అందుకొప్పుకోకపోతే- ... కట్నంకోసం మరో పెళ్ళి చేసుకోవాలని చూసేడు. దాని అదృష్టం బావుండి తప్పించుకుంది. మన... తెచ్చుకుని ఇంట్లో పెట్టుకున్నాం. అందరూ అలా... వుంటారాంటావేమో! నాకు తెలుసు- నువ్వలా... అంటావని. ఇవ్వాళా రేపూ- నూటికి తొంబై క... లాగే వున్నాయి. పేపర్లనిండా ఇవే చదు... తున్నాం.

మా కోర్టుకేసుల్లో సగం ఇవే. తన చేదు బ్రతుకు అనుభవం సీతకి రాకూడదని చేసింది. చదువు లేక పోయినా- ఎంత చక్కటి మాటందో విన్నావుగా "చెట్టిలాగుంటేనేమ్మా- నీడ చల్లగుండాలిగా..." అంది. టి.వి. సీరియళ్ళన్నీ పొద్దుట్నుంచి సాయం... త్రందాకా చూస్తావుగా. అందులోనూ సగం ఇవే కదా!" అని లేచెళ్ళిపోయారు. పార్వతమ్మగారు కిక్కురుమనలేదుగానీ- బాధపడకుండా మాత్రం వుండలేకపోయారు.

సీత మనసు ఆలోచన్లతో నిండిపోయింది. పార్వతమ్మగారితో- సత్తిపిన్ని చెప్పిన మాటల్ని బట్టి- సీతకి- సత్తిపిన్నికీ, తనకీ వున్న బంధుత్వం గురించీ- తన బ్రతుకు గురించీ కొంత అర్థమై- మొదటిసారిగా సత్తిపిన్నిమీద పూసంత అభిమానం కల్గింది.

ఆరాత్రి మంచం మీద ముడుచుక్కూర్చున్న సీతని చూస్తూ- రావుడన్నాడు "నేనంటే నీకిష్టం లేదుకదూ! నీపక్కని నేనసలు బాగా లేనని తెలుసు. నీకూ-నాకూ తెలియకుండానే మనం చూసుకో



కుండానే జరిగిపోయింది మన పెళ్ళి. నేనూ దిక్కులేనోణ్ణి. కూలి పన్జేసినా- మమ్మల్నేనాడూ పోషించలేదు నాన్న. తాగుడికే సంపాదన చాలేదికాదు. పైగా అప్పులు! అమ్మే నాలుగిళ్ళల్లో కష్టపడి పోషించేది.

నన్ను చదువుకోమని బళ్ళోకి పంపేది. నా చదువుకి సాయం- అమ్మ పన్జేసే ఇంట్లో పంతులమ్మగారూ-పంతులుగారూ. వారి దయతోనే ఎనిమిది పాసయ్యేను

. మాటతీరు, మంచి అలవాట్లూ నేర్పించేరు వారే. తరువాత చదువుకి నన్ను ఏదైనా హాస్టల్లో పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. బాగా చదివి వుద్యోగం చెయ్యమనేది అమ్మ. సరిగ్గా అప్పుడే జరిగింది- అప్పటికి వారం రోజుల్నుంచీ- జ్వరంతో బాధపడుతూ- లేవలేనిస్థితిలో మంచాన్నంటుకుపోయివున్న అమ్మని- తాగుడుమైకంలో ఒళ్ళు తెలీకుండా చావగొట్టేసేడు.

అమ్మ ఆయాసంతో బాధపడ్తూ నన్ను దగ్గరికి పిల్చి- "మీ అయ్య అప్పుల్లో మునిగిపోనాడు. ఆ అప్పులోల్లకి నిన్నమ్మేయ్యాలని సూస్తన్నాడు. నువ్వెటన్నా ఎల్లిపోయి బతుకు. మీ అయ్య సేతికి సిక్కక" అంటూనే ప్రాణాలొదిలేసింది.

అయ్య నన్ను బతకనిచ్చేలాలేడు. అమ్మపోయిన రాత్రి- అయ్య అప్పులోళ్ళు ఇంటికొచ్చేలోగానే- బట్టలూ- పుస్తకాలూ సంచీలో సర్దుకుని పంతులుగారింటికెళ్ళి సంగతంతా చెప్పేను.

"ఇక మీ నాన్న నిన్ను బతకనివ్వడు. మీ అమ్మ మాటే నిజం. నువ్వు అనకాపల్లి వెళ్ళిపో. మాకు తెల్సిన పెద్దనాయుడుగారున్నారు! ఆయనే ఏదో ఓదారి చూపిస్తారని పంతులుగారు నాయుడుగారి కుత్తరంరాసి, నాక్కొంత డబ్బిచ్చి పంపేసేరు. అప్పట్నుంచీ నాయుడిగారి కిరాణా కొట్లోనే పన్జేస్తూ- పెరిగి పెద్దయ్యేను. ఈమధ్యనే బియ్యం షాపు పని చూస్తున్నాను.

చదువు సాగలేదు. అమ్మకోర్కె నెరవేర్చలేకపోయినా అమ్మలా నా భార్య బాధపడకూడదనుకునే వాణ్ని. ఏ దురలవాట్లూ దగ్గరకి చేరనీయలేదు. సీతా! నీకేలోటూ రాకుండా చూస్కుంటాను. నీకిష్టం లేకపోతే చెప్పు! సత్తిపిన్ని నిన్ను సాధించకుండా- తప్పు ఎనామీదే వేస్కుని వెళ్ళిపోతాను. బాగా ఆలోచించుకుని రేపు రాత్రిలోగా చెప్పు. ఇష్టమైతే- 'వస్తాను' అను. ఇష్టంలేకపోతే 'వెళ్ళిపో' అను చాలు" అని చాప పర్చుకుని నిద్రపోయేడు.

పొద్దుటే సీత నిద్రలేచి గబగబా తయారై ప్లీడరు గారింటికెళ్ళి తన బాధా, రావుడన్న మాటలూ- అన్నీ రాధతో చెప్పుకుంది.


అన్నీవిన్న రాధ "సీతా! రావుడి రూపంలో అందంలేదు. మనసులో, బుద్ధిలో మంచితనముంది. ఆ మంచి- తోడులో నువ్వు సుఖపడగలవు. నువ్వు చెప్పినమాటల్ని బట్టి చూస్తే నువ్వంటే ప్రాణమని తోస్తోంది. అక్షరజ్ఞానముంది. అన్నింటికంటే ముఖ్యం- దురలవాట్లు లేవు. అందం వెనకాల- అదే ఆనందమని పరుగెట్టిన నా బ్రతుకేమైందో చూసావుగా! అందం శాశ్వతం కాదు" అని మంచీ-చెడులన్నీ వివరంగా చెప్పింది. "ఇక నీ ఇష్టం! నువ్వు బాగా ఆలోచించుకో" అంది రాధ.

"నిజమే! పెళ్ళయిన ఈ రెండు రోజుల్లో ఎన్ని ముచ్చట్లు! ఎన్ని సరదాలు! తనెప్పుడైనా- ఇవన్నీ ఎరుగునా! కనకమహాలక్ష్మి గుడికి తీసుకెళ్ళి- ఎంత చక్కగా పూజ చేయించేడు. బీచ్‌కెళ్ళేం. జగదాంబా హాల్లో సినిమా చూసేం! కైలాసగిరి, సింహాచలం, ఉడా పార్కూ- బజార్లతోపాటు ఎన్నెన్నో తిరిగేం.

హోటళ్ళకెళ్ళి టిఫిన్లూ, భోజనాలూ చేసేం. ఎక్కడా కాలు కందకుండా ఆటోల్లోనే తిప్పేడు. జోళ్ళదగ్గర్నుంచి చేతి రుమాళ్ళదాకా ఎన్నెన్నో కొన్నాడు. నన్నెంతో అపురూపంగా చూసుకున్నాడు. విశాఖపట్నం ఇంతుందా? ఇన్నేళ్ళొచ్చి- నాకివేమీ తెలీవుకదా! అంతా ఆశ్చర్యంగా వుంది. ఎప్పుడూ సత్తిపిన్ని తిట్లూ, చివాట్లూ. ఇదే నా బతుకు! అయిదో ఏట నన్ను దుంపల బళ్ళో వేసింది.

పదేళ్ళొచ్చినా- మూడోక్లాసు దాటలేదు. "సదివింది సాల్లే!" అని అంట్లపనిలో పెట్టేసింది. ఎక్కడా నిల్చోనిచ్చేదికాదు. ఆడుకోనిచ్చేదికాదు. ఎప్పుడూ కొత్తబట్టలెరగను. ఆయమ్మా- ఈయమ్మా ఇచ్చిన పాత బట్టలే. కడుపునిండా కూడెరగను. గంజినీళ్ళన్నమే. ఈడుపిల్లల్తో మాట్లాడనిచ్చేదికాదు.


ఆడుకోనిచ్చేదికాదు. సత్తిపిన్ని లేనప్పుడు గంగా, వరాలు, కనకాల్తో ఆడుకునేదాన్ని. వాళ్ళెట్టిన జంతికలో, చేగోడిలో ఎంతో అపురూపంగా తినేదాన్ని. ఎప్పుడైనా సత్తిపిన్ని కంటపడ్డానా ఆ వేళకి చావుదెబ్బలే. వాళ్ళూ సత్తిపిన్ని నోటికి జడిసి రానిచ్చేవాళ్ళు కాదు. ప్లీడరుగారింట్లో పనికి పెట్టేకే సత్తిపిన్ని పోరుతోబాటు బాధలు తప్పేయి. సుబ్బరంగా కడుపునిండా తిండి తినేదాన్ని. సత్తిపిన్ని కూడా అనేది "నే నింటి కొచ్చేదాకా- నాకిప్పుడు బెంగనేదే! ఆ పెద్దింట్లో- ఆయమ్మగారి నీడలో నీకు వయినం, వందనీకం వత్తా





## మూకుమ్మడి జబ్బులు

కందుకూరు దగ్గర ఓ మారుమూల గ్రామంలో ఓ విచిత్రమైన జబ్బు ఎందరి ప్రాణాలనో తీస్తోంది. పేరులేని ఈ జబ్బు లక్షణం ఏమిటంటే కాళ్ళు విపరీతంగా లాగడం, నడవలేకపోవడం, కిడ్నీలు దెబ్బ తినడం, డల్‌గా ఉండడం, మంచంలో పడిపోవడం... లాంటివి ఈ జబ్బు లక్షణాలు. ఈ చిత్రమైన జబ్బుతో ఇప్పటికే ఎందరో చనిపోయారు. కనీసం ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రకాశం జిల్లాకి పదిహేను కిలోమీటర్ల దూరంలో వున్న ఈ పల్లె ప్రజల దీనస్థితిని పట్టించుకుంటే బావుండును.

– శశి







## మరో కామెడీ చిత్రం

'ఖడ్గం' చిత్ర విజయం శ్రీకాంత్‌లో నూతనోత్సాహం కలుగజేసింది. ఇ. సత్తిబాబు దర్శకత్వంలో వెలువడుతున్న కామెడీ చిత్రం 'ఒట్టేసి చెబుతున్నా'లో శ్రీకాంత్ విభిన్నత రహా పాత్రను పోషిస్తున్నాడు.

'ఓ చిన్నదానా!', 'తిరుమల తిరుపతి వెంకటేశ' చిత్రాల్లో నటించిన బ్రహ్మానందం- 'తిరిగి ఆయన దర్శకత్వంలో నటిస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా వుందని' అన్నారు. అంటే త్వరలో మనం మరో మంచి కామెడీ చిత్రాన్ని ఎంజాయ్ చేయబోతున్నామన్నమాట!

– కావ్య

దనీ, కూడూ-గుడ్డా బాగుంటాదనెట్టేను. ఈ పేటలోనే నేనొచ్చేదాకా గాల్లోకొగ్గేస్తే- పుల్లిస్తార్రాకైపోనే నీ బతుకు.''

అక్కణ్ణుంచి ఆలోచించుకుంటూ సీత- వరాలూ- కనకం దగ్గర్కి పరుగెట్టుకొచ్చింది. వాళ్ళూ అన్నీ చూసి ఆలోచించేరు. "సీతా! రావుడి ఆకారం ఇకారవే. ఏం చేత్తాం. కానీ- ఆడి బుద్ధి బంగారం. సెడ్డలవాట్లు లేవు. నీకా తెగింపు లేదు. సత్తిపిన్ని తప్ప మరో అండాదండా నేదు. నీదెప్పుడూ బయం బతుకే. ఎల్లి సూడు. నచ్చనేదూ వచ్చేయ్! నీ సత్తిపిన్నీ- నీ తిప్పలూ నీకుండానే వుంటాయి'' అన్నారిద్దరూ. 'అందరూ అలాగే అంటున్నారు' అనుకుంటూ ఇంటికొచ్చేసింది.

తనకి తనే అన్నీ ఆలోచించుకుంది. 'ఆ బెమ్మ దేవుడు నాకీదారే రాసి పెట్టేడు కాబోలు' అని ఓ నిర్ణయానికొచ్చేసింది.

రాత్రి ఆలస్యంగా ఇంటికొచ్చేడు రావు(డు.

పెద్ద స్వీట్ పేకెట్టొకటి, చిన్నదొకటి, అరడజను యాపిల్ పళ్ళు పట్టుకొచ్చేడు. పెట్టెతీసి బట్టలన్నీ సర్దుకున్నాడు.

"సీతా! ఏమాలోచించేవు?"

"ఊఁ"

అదిరే గుండెల్తో అడిగేడు సీత జవాబుకోసం చూస్తూ.

"వస్తాను."

రావుడు ఎదురుచూడని జవాబిది.

"సీతా!'' మాటల్లో చెప్పలేని ఆనందంతో సీతని దగ్గరగా తీసుకున్నాడు. నాయుడుగారు పెళ్ళి బహుమతిగా ఇచ్చిన వుంగరం సీత వేలికి తొడిగేడు. సీత నోటికి స్వీటందించేడు. పొద్దుటే లేచి వెళ్ళడాన్కి సిద్ధమవుతున్నారు.

"వణ్ణాలు తినెల్దంలే'' అంది సత్తిపిన్ని. ముందుగా తెచ్చిన కొత్తపెట్టెలో చీరెలు, జాకెట్లూ సర్ది రెండు బిందెలూ, రెండు కంచాలూ, గ్లాసులూ, చలిమిడి, పసుపూ, కుంకం, పళ్ళూ అన్నీ సర్ది సీతని తీస్కుని రావుడి వెంట బయల్దేరింది సత్తెమ్మ. అనకాపల్లిలో బస్సుదిగి తిన్నగా రావు(డింటికి వెళ్ళేరు. ఇల్లు చూడగానే సంబరపడింది సీత. చిన్న వంటగది, ఓ పెద్ద గది. సిమెంటు గచ్చు. వింటింట్లో స్టవ్వూ, వంట సామాన్లూ అన్నీ చక్కగా సర్దివున్నాయి. గదిలో పట్టెమంచం, పరుపూ, ఓ టేబులు, రెండు కుర్చీలు, బ్లాకండ్-వైట్ టీ.వి. ఆ పక్క అల్మారాలో రావు(డి పుస్తకాలూ, బట్టలూ అన్నీ వున్నాయి.

సత్తెమ్మ కూడా బాగా సంతోషించింది. నిన్నటి దాకా పూరి గుడిసె, కుక్కిమంచం బాధలూ, భయాలూ, ప్లీడరుగారింట్లో చచ్చే చాకిరీ. ఇప్పుడు ఈ ఇల్లూ సామాన్లూ, మంచం పరుపు, అన్నిటి కంటే ఎక్కువగా తనని ప్రాణంగా చూస్తున్న రావు(డి ప్రేమా.. ఎంతలో తన దశ మారిపోయింది ఊహించని మార్పు''

ఆ రాత్రి రావు(డు కేరియరు తెచ్చిపెట్టేడు.

ఆ తెల్లవారి సత్తెమ్మ బయలుదేరింది. రావు(డు సత్తెమ్మకి కొత్తచీర కొనిపెట్టేడు. సీతని దగ్గర తీస్కుని కళ్ళనీళ్ళెట్టుకుంది సత్తెమ్మ. పుట్టి బుద్ధెరిగి సత్తిపిన్ని కళ్ళల్లో నీళ్ళుగాని, తనని దగ్గర తీస్కున్న అభిమానంగానీ ఎరగని సీతకూడా కళ్ళల్లో నీళ్ళూరేయి.

"ఇల్లూ-గుమ్మం సుబ్బరం చేస్కుని, ఏంటి కమ్మగా వండెట్టు. ఎవరిల్లకీ పెత్తనాలకెల్లక. ఒద్దిగ్గా గుండు'' అని సీతకి జాగ్రత్తలు చెప్పింది. "సిన్నకాపురం-సితుకుల మంటాని- సంపాదనంతా సంసారం లకెట్టెయ్యక ఆనక పిల్లాపాప పుట్టుకొస్తారు. పెంచి పెద్దసెయ్యాల'' అని రావు(డి కూడా చెప్పి- సీతని నీ సేతుల్లో ఎట్టేను! ఎలా సూసుకుంటావో!'' అంది.

"నువ్వే చూద్దుగాని'' అన్నాడు.

సత్తెమ్మని బస్సెకించి- పళ్ళూ స్వీట్లు పట్టుకుని సీతతో నాయుడిగారింటికెళ్ళాడు రావు(డు. నాయుడిగారి భార్య సీతకి చీరాజాకెట్టు ఇచ్చి బొట్టుపెట్టి దీవించింది.

"రావు(డూ అదృష్టవంతుడివిరా! చక్కగా వుంది సీత! సీతా, రావు(డూ బుద్ధిమంతుడు. మా చేతుల్లోనే మంచిగా పెరిగి పెద్దయ్యాడు. ఏదైనా చెప్పాలనుకుంటే నాదగ్గరికొచ్చి చెప్పు! నీకు రావు(డు మంచి భర్త. చక్కగా బతకండ''ని చెప్పేరు.

ఇంటికొస్తూ- రావు(డు దార్లో చెప్పేడు సీతకి "ఇప్పుడు మనముంటున్న ఇల్లు నాయుడిగారిదే అద్దెలేకుండా ఇచ్చేరు. కరెంటు బిల్లు కట్టాలి మనం. అంతే! ఇన్నాళ్ళూ- నా జీతం డబ్బులు దాచి చీటి కట్టేరు ఈయమ్మగారే! ఆ చీటి డబ్బుల్లోనే- ఇవన్నీ కొన్నాను. నెక్లెసూ-పట్టుచీరా ఆయమ్మగారే ఎంచి కొన్నారు. నీకు నచ్చేయా అన్నీ'' అన్నాడు.

సీత తలూపి నవ్వింది. పెళ్ళై ఇన్నాళ్ళకి సీత నవ్వుచూసి మురిసిపోయాడు రావు(డు.

హిమబిందు స్పర్శలో విచ్చుకున్న చల్లని వెన్నెల పారిజాతంలా వుంది సీత ఆ నవ్వులో.

★

